GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
THE
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 08-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

నేడే దీ(పా)వళి...
దుమారం రేపాలా?



- దీపాల కాంతుల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పల్లెలు
- భక్తిశ్రద్ధలతో కేదారి నోమ, సంప్రదాయాలకు పెద్దపీట
- టపాసుల మోతలో అప్రమత్తత అవసరం
- పిల్లలను బాణసంచాకు దూరంగా ఉంచాలంటున్న నిపుణులు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి

చీకటిని పారద్రోలి వెలుగులను నింపే దీపావళి పండుగకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పల్లెలు ముస్తాబయ్యాయి. ఇంటి మంద్దేధ్ల ధీపాల వెలుగులు, రంగురంగుల ముగ్గులు, బంధుమిత్రుల సందడి, టపాసుల మోతతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకుకున్నాయి. చిన్నా పెధ్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ దీపావళి వేడుకలను ఆనందోత్సాసాలతో జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.

2లో



పవిత్రంగా కేదారి నోమ..



దీపావళి పర్వదినం సందర్భంగా మహిళలు భక్తిశద్ధలతో క్రేధారి నోము ఆచరించేందుకు పర్యాట్లు చేసుకున్నారు. కుటుంబ సాభాగ్యం, ఆయురారోగ్యాలు, సుభసంతోసాలు కలగాలని కోరకుంటూ సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తారు. పూజా కార్యక్రమాలతో ఇళ్లలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకోనుంది. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను నేటి తరం కూడా కోనసాగించడం విశేషం.

దీపాల కాంతుల్లో పల్లెలు..



పల్లెల్లో దీపావళి సందడి ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఇళ్ల ముందు అందమైన ముగ్గులు, గుమ్మాలకు తోరణాలు, వీధుంబ వెలిద ప్రమిధలు పండుగ వాతావరణాన్ని మదింత అంధంగా మారుస్తాయి. కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి పండుగ జరుపుకోవడం, పిల్లల ఆనందం, బంధువుల రాకపోకలతో గ్రామాల్లో సందడి నెలకోంటుంది. విద్యుత్ దీపాల కాంతులతో పాటు మట్టి ప్రమదల వెలుగులు పల్లెలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

టపాసులపై అప్రమత్తత అవసరం..



- పిల్లలను బాణసంచాకు దూరంగా ఉంచాలి.
- నిద్దిష్ట ప్రదేశాల్లోనే, పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలి.
- దీపాలు, టపాసుల వల్ల అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు.
- పొగ, శబ్ద కాలుష్యంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

అమ్మను మంచిగా చూసుకో.. దుకాణం బాగా నడుపుకో!

చిరు వ్యాపారికి రూ.10 వేల ఆర్థిక సాయం చేసిన జగ్గారెడ్డి

అమ్మను పట్టించుకోవడం లేదని తెలిస్తే చెంప పగులగొడతా అంటూ సరదాగా హెచ్చరిక జారీ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07: అమ్మను మంచిగా చూసుకోవాలని, దుకాణాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఓ చిరు వ్యాపారికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. సంగారెడ్డి గంజ్ మైదాన్ ప్రాంతంలో కల్లు కాంపౌండ్ వద్ద మిర్చి దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తితో ఆయన సరదాగా ముచ్చటిస్తూ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. తన కుమారుడి వివాహ వేడుక ఏర్పాట్లలో భాగంగా శనివారం గంజ్ మైదాన్ ప్రాంతాన్ని జగ్గారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ఏర్పాట్లపై చర్చిస్తూ పక్కనే ఉన్న కల్లు కాంపౌండ్‌లోకి వెళ్లారు. అక్కడ మిర్చీలు అమ్ముతున్న చిరు వ్యాపారిని పలకరించారు. గతంలో సైకిల్ పుల్లలకు మాంసం పెట్టి సీకులు కాల్చి విక్రయించేవారని, ఇప్పుడు మటన్ సీకులు తయారు చేయడం లేదా అని సరదాగా ప్రశ్నించారు. ప్రస్తుతం సీకులు తయారు చేయడం లేదని, మిర్చీలు అమ్ముకుంటున్నానని వ్యాపారి సమాధానమిచ్చారు. అనంతరం ఆ వ్యాపారి తల్లి ఆరోగ్యం గురించి జగ్గారెడ్డి ఆరా తీశారు. దుకాణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న మరో వ్యక్తి వ్యాపారి తన తల్లిని సరిగా చూసుకోవడం లేదని జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన రూ.10 వేలు అందిస్తూ దుకాణానికి కావాల్సిన సామగ్రి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. దుకాణాన్ని బాగా నడుపుకోవాలని, తల్లిని ప్రేమగా చూసుకోవాలని హితవు పలికారు. అమ్మను పట్టించుకోవడం లేదని తనకు తెలిస్తే చెంప పగులగొడతానంటూ సరదాగా హెచ్చరించారు. చిరు వ్యాపారికి ఆర్థిక సాయం అందించడంతో పాటు తల్లిదండ్రుల



పట్ల బాధ్యతను గుర్తుచేసిన జగ్గారెడ్డి మాటలు అక్కడివారిని ఆకట్టుకున్నాయి.

నేడే దీ(పా)వళి... దుమారం రేపాలా?





వేడుకల్లో బాణసంచా కాల్చేటప్పుడు అప్రమత్తత అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులను టపాసులకు దూరంగా ఉంచాలని, పెద్దల పర్యవేక్షణ లేకుండా బాణసంచా కాల్చేందుకు అనుమతించవద్దని చెబుతున్నారు. టపాసులు కాల్చే సమయంలో చేతులు, కళ్లకు గాయాలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ఇళ్ల సమీపంలో బాణసంచా కాల్చకుండా బహిరంగ ప్రదేశాలను ఎంచుకోవాలి. కాలిపోయిన టపాసులను వెంటనే చేతులతో తాకకూడదు. సమీపంలో నీళ్లు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలి. కాలిన గాయాలు లేదా ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం పొందాలని నిపుణులు సూచిస్తున్నారు.

సంతోషాల పండుగ.. బాధ్యతతో జరుపుకుందాం

దీపావళి అంటే కేవలం టపాసుల మోత, వెలుగుల హడావుడి మాత్రమే కాదు.. కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకునే పండుగ. పర్యావరణానికి హాని కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని తగ్గిస్తూ, ఇతరులకు ఇబ్బంది కలగకుండా వేడుకలు జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఆనందం పేరుతో ప్రమాదాలను ఆహ్వానించకుండా, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పండుగను జరుపుకోవాలని పలువురు సూచిస్తున్నారు. వెలుగుల పండుగ ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పల్లెలు దీపావళి వేడుకలకు సిద్ధమయ్యాయి.

క్రైమ్ మిర్రర్ శుభాకాంక్షలు..

వెలుగుల దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ..

క్రైమ్ మిర్రర్ పాఠకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు. -- క్రైమ్ మిర్రర్ కుటుంబం



కుమారుడి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

ప్లాస్టిక్ నివారణకు 50 స్టీల్ ప్లేట్లు, 50 స్టిల్ గ్లాసుల పంపిణీ

వనపర్తి నంబర్ 07 క్రైమ్ మిర్రర్ అయ్యప్ప దీక్ష కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీ శ్రీ మిట్ట భక్తాంజనేయ అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాటిపాముల గ్రామానికి చెందిన కన్నెస్వామి రాఘవేందర్ రెడ్డి తన కుమారుడు విహాన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమానికి దాతగా ముందుకొచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అందజేయడంతో పాటు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలనే సంకల్పంతో 50 స్టీల్ ప్లేట్లు, 50 స్టీల్ గ్లాసులను స్వాములకు పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని, ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ వస్తువులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ కార్యక్రమం సందేశాన్నిచ్చింది. ఈ సందర్భంగా దాత రాఘవేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులపై హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రీ మిట్ట భక్తాంజనేయ అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్వాహకులు ఆకాంక్షించారు.

అసంపూర్తి ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండ

అజిలాపూర్‌లో పేద కుటుంబానికి ఇటుకల అందజేత

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. గ్రామానికి చెందిన రేవల్లి లక్ష్మమ్మ ఇంటి నిర్మాణం పూర్తిచేసుకునేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు గదులకు సరిపడా ఇటుకలను అందజేశారు. రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఈ సాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి అవసరాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధగొని రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వరికుప్పల అడువయ్య, కాలే శ్రీశైలం, వడ్ల నరసింహ, గోరటి ఆంజనేయులు, రేవల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత.. రెండో వార్డులో బోరు పనులు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్): కడ్తాల్ గ్రామ పరిధిలోని రెండో వార్డులో బోరు ఇరుక్కుపోవడంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోరును బయటకు తీసే పనులు చేపట్టారు. కడ్తాల్ సర్పంచ్ రాయకంటి బిక్షపతి, గ్రామపంచాయతీ కార్యదర్శి అల్లాజీ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు జంగీర్ బాబా ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి. వార్డులో తాగునీటి సమస్య తలెత్తకుండా బోరును బయటకు తీసి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తోందని తెలిపారు.

విజేతలను అభినందించిన శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన శంషాబాద్ జోన్ మరియు బడంగ్‌పేట్ సర్కిల్-16 ఉద్యోగులను శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. జీహెచ్ఎంసీ క్రీడా పోటీలలో శంషాబాద్ జోన్ తరఫున క్రికెట్ విభాగంలో బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య జట్టు కెప్టెన్‌గా వ్యవహరించి తృతీయ బహుమతిని సాధించారు. అదేవిధంగా క్యారమ్స్ విభాగంలో బడంగ్‌పేట్ సర్కిల్ మహిళా వార్డు అధికారులు బేబీ మరియు సాయిగీత ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ విజేతలను అభినందిస్తూ, క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, వెటర్నరీ అధికారి రవిచంద్ర, స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ మరియు విజేతలుగా నిలిచిన అధికారులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేని వారికి ఎన్నికల సంఘం మరో అవకాశం

నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలి : అదనపు కలెక్టర్ వినోద్ కుమార్



వనపర్తి, నవంబర్ 07 (క్రైమ్ మిర్రర్): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ూ×=-2026) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేలా అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ూ×=-2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్ల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. అర్హులైన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవంబర్ 21వ తేదీ వరకు ఫారాలు సమర్పించవచ్చని వెల్లడించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన (ూూణణ) ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొని సమర్పించవచ్చని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ూ×= ప్రక్రియలో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాలో గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో 38,564 మంది ఓటర్ల పేర్లు తొలగించబడినట్లు తెలిపారు. వీరిలో అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లకు బీఎల్వోల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తామని, సంబంధిత ఓటర్లు నవంబర్ 21వ తేదీలోపు వాటిని తిరిగి సమర్పించాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రైతుల ఓటు హక్కును కాలరాయొద్దు.. పీఏసీఎస్‌లకు ఎన్నికలు నిర్వహించాలి

నామినేటెడ్ పాలకవర్గాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి..

-బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాలను ఎన్నికల ద్వారా కాకుండా నామినేటెడ్ పద్ధతిలో నియమించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నిర్ణయం రైతుల ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్ విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికల ద్వారానే పాలకవర్గాలను ఎన్నుకుంటూ వస్తున్నారని తెలిపారు. అలాంటి కీలకమైన సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా నామినేటెడ్ కమిటీలను నియమించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు పీఏసీఎస్‌లు వెన్నెముక లాంటివని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు వంటి సేవలు ఈ సంఘాల ద్వారానే అందుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కీలకమైన సంస్థల్లో రైతులకు తమ ఓటు హక్కు ద్వారా నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం లేకుండా చేయడం రైతు వ్యతిరేక నిర్ణయమని విమర్శించారు. ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత ఉందనే కారణంతోనే ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానాన్ని తీసుకొచ్చారని వారు ఆరోపించారు. ఆరు నెలల పాటు తాత్కాలిక కమిటీలను ఏర్పాటు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, ఆ గడువు ముగిసిన తర్వాత మళ్లీ పొడిగించదనే గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు. నామినేటెడ్ విధానం వల్ల పారదర్శకతకు భంగం కలగడంతో పాటు అవినీతి, పక్షపాతానికి అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి రైతుల హక్కుల కోసం పోరాడతామని తెలిపారు. కౌన్సిలర్లు దుడ్డు ఆంజనేయులు యాదవ్, నాగిళ్ల జగన్, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, వస్పుల సాయిలు, సైదులు గౌడ్, పుల్లారెడ్డి, శ్రీశైలం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆమనగల్‌లో 70వ ఎస్‌జీఎఫ్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

10 జోన్ల నుంచి 250 మంది విద్యార్థుల హాజరు.. బాలబాలికలకు పోటీలు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు): కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) జోనల్ స్థాయి అండర్-14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ పోటీలను శనివారం ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారి పి. పాండు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ సత్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, ప్రముఖ సంఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము, కౌన్సిలర్లు ఎనుముల రమేష్, జగన్, అనూష, శ్రీశైలం, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, ట్రస్మా అధ్యక్షుడు అల్లాజిగౌడ్, శివలింగం, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఆమనగల్ డివిజన్‌లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) సౌజన్యంతో ఈ పోటీలను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 10 జోన్ల నుంచి సుమారు 250 మంది బాలబాలికలు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాలల నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు నమోదుకు మరొక అవకాశం :రంగారెడ్డి జిల్లా కలెక్టర్

క్రైమ్ మిర్రర్/ రంగారెడ్డి ప్రతినిధి: నవంబర్ 07: ఎస్ఐఆం ప్రక్రియలో భాగంగా గత ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాలో పేరు నమోదు కాని వారికి తుది జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో సువర్ణ అవకాశం కల్పించిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో నిర్వహించిన సర్వే సమయంలో వివిధ కారణాల వల్ల పేర్లు నమోదు చేసుకోలేకపోయిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విచారణ సమయంలో ఇంటి వద్ద అందుబాటులో లేనివారు, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చిరునామా మారినవారు, ఎన్యూమరేషన్ దరఖాస్తులు సమర్పించని వారు, వెంటనే తమ సంబంధిత బూత్ లెవెల్ అధికారిని తక్షణమే సంప్రదించి అవసరమైన వివరాలతో పేరు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తుది ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దళితులకే కేటాయించాలి

దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు): ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్ పదవులను కూడా దళితులకు కేటాయించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దళిత సీనియర్ నాయకులు జంతుక జానయ్య, వసపుల సాయిలు పులి కంటి మైసయ్య మాట్లాడుతూ.. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రవర్ణ నాయకులు దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని విమర్శించారు. అగ్రవర్ణాలకు సంబంధించిన సమస్యలు, పంచాయతీల పరిష్కారంలో దళితులను ముందుంచుకుంటున్న నాయకులు, పదవుల కేటాయింపు విషయానికి వచ్చేసరికి మాత్రం వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఇప్పటివరకు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు దళితుల అభ్యున్నతికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆమనగల్ మార్కెట్ కమిటీ వంటి నామినేటెడ్ పదవుల్లోనైనా దళితులకు అవకాశం కల్పించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్ పదవులను కూడా దళిత నాయకులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించు కోకుండా వారి ఆత్మగౌరవం, రాజకీయ ప్రాధాన్యతను గుర్తించి పదవులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో దళిత సంఘాలన్నీ ఐక్యంగా ఏర్పడి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పులికంటి మైసయ్య, మల్లెపువ్వు మల్లేష్, డొక్కా పురుషోత్తం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పసుపుల సురేష్, కంబాలపల్లి అల్లాజీ, జంతుక శ్రీశైలం, వస్పుల లక్ష్మణ్, వస్తువుల భరత్, మీసాల శంకరయ్య, గుర్ల వెంకయ్య పాల్గొన్నారు.





పీఏసీఎస్ చైర్మన్ భూపతిరెడ్డికి ఘన సన్మానం

వెల్దండలో శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): ఉమ్మడి వెల్దండ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా మరోసారి నియమితులైన ఎన్నం భూపతిరెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. వెల్దండ గ్రామానికి చెందిన ఆయన గతంలో రెండుసార్లు సర్పంచ్‌గా, ఒకసారి మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పనిచేయగా, ప్రస్తుతం డీసీసీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మత్స్యకార సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా డైరెక్టర్, వెల్దండ గ్రామ ఉపసర్పంచ్ కాషారపు వెంకటయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి ఎన్నం భూపతిరెడ్డికి శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు చేపట్టనున్న ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ ముదిరాజ్, పెంటయ్య, మట్ట నిరంజన్ గౌడ్, కృపానందం, ముదిగొండ రమేష్, గుండాల దేవాలయ కమిటీ సభ్యులు బాదేపల్లి మల్లేష్ ముదిరాజ్, మాజీ సభ్యులు భయ్య మల్లేష్ ముదిరాజ్, నాయకులు కాషారపు మల్లేష్, లింగం, రాంపురం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కైలాసం గుట్టకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం

నూతన బోర్ మోటార్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: పట్టణ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కైలాసం గుట్ట వద్ద భక్తుల తాగునీటి సౌకర్యార్థం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బోర్ మోటార్‌ను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కైలాసం గుట్టకు పెద్ద సంఖ్యలో భక్తులు, శివస్వాములు తరలివస్తున్న నేపథ్యంలో వారికి తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నూతన బోర్ మోటార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పసుల రమాకాంత్ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, పురం మహేష్, రఘు, బాల్‌రాజ్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.





చుక్కాపూర్‌లో ఘనంగా యాదవుల సదర్ వేడుకలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు): రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం చుక్కాపూర్ గ్రామంలో యాదవుల ఆధ్వర్యంలో సదర్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ సందడిని నింపాయి. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము, రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన సదర్ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యాదవుల ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరి భాగస్వామ్యంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

మృతుడి కుటుంబానికి తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక సహాయం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన పోలే బక్కయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు తలసాని అనిల్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. తన తరఫున కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, డిప్యూటీ సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు అభివర్మ, ఆకుల దయాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య, పోలే భాస్కర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు

రామాపురంలో ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని రామాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు సొంత నివాసాన్ని సమకూరుస్తున్నామని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను



త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

ఘనంగా సీవీ రామన్ జయంతి వేడుకలు



సర్ సీవీ రామన్ దేశానికి గర్వకారణం

ప్రధానోపాధ్యాయులు బట్టు మధు

క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో భారతరత్న, నోబెల్ పురస్కార గ్రహీత సర్ సి.వి.రామన్ జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు విద్యార్థులు రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ సివి రామన్ విజ్ఞాన శాస్త్రంలో అనేక ప్రయోగాలు చేశారని వారు చేసిన ప్రయోగాల్లో రామన్ ఎఫెక్ట్ ప్రసిద్ధమైనదని తద్వారా విజ్ఞాన శాస్త్రంలో భారత కీర్తిని విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు .భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం సైదులు, ఎం భానుమతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ ,జానకి రాములు, శౌరి అన్నపూర్ణ ,నాగమణి, హఫ్రూన్ బికోజి ఎం యాదగిరి, రామ్మూర్తి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై మహిళలకు అవగాహన కార్యక్రమం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై ఎంపీడీవో గాలి యాదయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, వాటి ప్రభావాలు, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మహిళలకు వివరించారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి పోషకాహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు..మహిళలు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై



ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పౌష్టికాహార అలవాట్లను పెంపొందించుకోవాలని ఎంపీడీవో సూచించారు.



విస్టా క్విజ్‌లో సెయింట్ పాల్స్ హైస్కూల్ విజయం

ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు ద్వితీయ స్థానం.. విజేతలకు రూ.20 వేల నగదు బహుమతి

23 పాఠశాలల నుంచి 138 మంది విద్యార్థుల పోటీ

నర్సాపూర్,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07: విస్టా క్విజ్ సర్కూట్ రెండో పోటీల్లో సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రూ. 20 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్‌లో ఈ పోటీలు నిర్వహించారు. మొత్తం 23 పాఠశాలలకు చెందిన 69 జట్లలోని 138 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కరెంట్ అఫైర్స్ అంశంపై నిర్వహించిన పోటీల్లో సెయింట్ పాల్స్ హైస్కూల్‌కు చెందిన లక్ష్ చవాన్, మహమ్మద్ అర్మాన్ ఉల్లా సిద్ధిఖీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఆర్మీ పబ్లిక్ స్కూల్ బొల్లారం జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించి రూ. 15 వేల బహుమతిని, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఉప్పల్ జట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ. 10 వేల బహుమతిని అందుకున్నాయి. ఈ పోటీల్లో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది ‘ఫుడ్ ఫర్ థాట్’ రౌండ్. ఇందులో ఆహార పదార్థాలను రుచి చూసి వాటికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి వచ్చింది. తొలుత రాత పరీక్ష నిర్వహించి, అనంతరం రెండు సెమీఫైనల్స్, ఫైనల్ పోటీలను నిర్వహించారు. సెమీఫైనల్‌లో ప్రతిభ కనబరిచిన సెయింట్ పాల్స్ జట్టు ఫైనల్‌లోనూ విజయం సాధించింది. విద్యార్థుల్లో సమకాలీన అంశాలపై అవగాహన, జిజ్ఞాస, స్వతంత్ర ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ కె.వి. విష్ణు రాజు ఆలోచనతో విస్టా క్విజ్ సర్కూట్ ప్రారంభమైంది. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రపంచ పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు దోహదపడుతున్నాయి. విస్టా క్విజ్ డైరెక్టర్ క్విజింగ్ న్యాయపతి గౌతమ్ పోటీలను నిర్వహించారు. ‘వేర్ క్యూరియాసిటీ కాంపీట్స్’ నినాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

క్రైమ్ మిర్రర్,మంగపేట: ప్రజల అవసరాలను గుర్తించి,అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండలంలోని బుచ్చంపేట గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి అర్హులైన పేద కుటుంబాల లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

సంక్షేమ పథకాల అమలే లక్ష్యం

పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా నిలుస్తుందని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సంక్షేమ ఫలాలను అందించేందుకు ప్రభుత్వం కంకణబద్ధమై పనిచేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను నిరంతరం గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు చేరేలా చూడడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు మరింత సులభంగా సేవలు అందేందుకు ఆధునిక స్మార్ట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని అర్హులైన ప్రతి



పేద కుటుంబానికి రేషన్ బియ్యం సకాలంలో అందడం వల్ల వారికి ఆర్థిక ఊరట లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యోరి యానయ్య,జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకటరెడ్డి,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగం భానుచందర్,నాయకులు గడ్డం శ్రీహరి,పల్లె శోభన్,పన్నాల కొండల్ రెడ్డి,గడ్డం పరమేశ్,రాచకొండ సోమయ్య, లబ్ధిదారులు, డీలర్ కవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

సన్ షైన్ పాఠశాలలో ఘనంగా దీపావళి పండుగ

చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను పండగ జరుపుకునే కారణాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న గారు మాట్లాడుతూ దీపావళి పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయం అని చీకటి నుండి వెలుతురులోకి రావడం అని, కావున మనం కూడా కింది స్థాయి నుండి పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపాల్ వినయ్, తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



బియ్యం వ్యాపారులపై క్రిమినల్ కేసులు

బియ్యాన్ని అధిక ధరలకు విక్రయించిన 15 మంది వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తాము సూచించిన ధరలకు కాకుండా అత్యధిక రేట్ల విక్రయాలతో పాటు ధరల పట్టిక బ్యానర్ ఏర్పాటు చేయని వ్యాపారులపై కేసులు నమోదయ్యాయని తెలిపారు. కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్‌లలో తెలంగాణ బీపీటీ కిలో బియ్యం రూ. 66, తెలంగాణ సోనా బియ్యం కిలో రూ. 74, తెలంగాణ శ్రీరామగోల్డ్ బియ్యం కిలో రూ. 79 లకు నిర్ణయించారు. అయితే మూడు రకాల బియ్యానికి సంబంధించి పౌరసరఫరా శాఖ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా ఆరు ప్రత్యేక రైస్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, సాయిరైస్ డిపో అలంకృత రిసార్ట్స్ ఎదురుగా తూంకుంట, ఎస్ఎల్ఎన్ఎస్ రైస్ డిపో విజిటబుల్ మార్కెట్ ఉప్పల్, శ్రీ సిద్దేశ్వర ట్రేడర్స్ వినాయక్‌నగర్, గణేశ్ ట్రేడర్స్ చర్లపల్లి , శ్యామల ఎంటర్‌ప్రైజేస్ రైతుబజారు జేఎన్‌టీయూ కూకట్‌పల్లిలో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బియ్యం అధిక ధరలకు విక్రయించే దుకాణాల వివరాలను తెలిపితే సదరు వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.



యాదవుల ఐక్యత, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతా...

- అఖిల భారత యాదవ మహాసభ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: యాదవ సామాజిక వర్గం విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అఖిల భారత యాదవ మహాసభ కల్వకుర్తి నియోజకవర్గ నూతన అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ అన్నారు..శనివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు అడ్వకేట్ రవీందర్ యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు లాలు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వావిళ్ల సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా జక్కుల చిన్న జంగయ్య యాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవ సామాజిక వర్గంలో విద్యా చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానన్నారు. పేద విద్యార్థులకు విద్యా సహకారం అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు, పోటీ పరీక్షలపై అవగాహన కల్పించడం, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, న్యాయ సహాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని తెలిపారు. సమాజ అభివృద్ధికి ఐక్యత, పరస్పర సహకారం ఎంతో అవసరమని, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నికలి

నియోజకవర్గ అధ్యక్షుడిగా జక్కుల చిన్న జంగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఇడమోని తిరుపతయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా నకినమోని వెంకట యాదవ్, ఈ. సురేష్ యాదవ్, కార్యదర్శిగా గోసుల అమర్ యాదవ్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా రుక్కయ్య యాదవ్, నకినమోని పెద్దయ్య యాదవ్‌లను నియమించారు. మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల అధ్యక్షుడు లింగం తిరుపతయ్య, గౌరవ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్, ఊరుకొండ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, వంగూరు మండల అధ్యక్షుడు పుల్లయ్య యాదవ్, చారకొండ అధ్యక్షుడు బిక్షపతి, వెల్దండ మండల అధ్యక్షుడు తనిష్ యాదవ్, సామాజిక వర్గ పెద్దలు, యువకులు మల్లేష్ యాదవ్, సంజీవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రస్థాయి రైతు మేళా

తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడులు సాధించడమే ప్రధాన ఉద్దేశం

ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన

-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, సాగులో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు పరిచయం చేయడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రస్థాయి రైతు మేళాను నిర్వహిస్తోందని,ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పరిస్థితులకు తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడులు సాధించడం, సాగు ఖర్చులను తగ్గించుకోవడం, పంటల ఉత్పాదకతను పెంచుకోవడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు ఈ రైతు మేళా ప్రత్యేక వేదికగా నిలవనుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట గ్రామంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళాను ఈ నెల 7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనేలా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 2,500 మంది రైతులను ఎంపిక చేసి ఈ నెల 9వ తేదీన రైతు మేళాను రైతులు వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను అధిగమించడంతో పాటు, రైతులకు నూతన సాగు విధానాలపై అవగాహన కల్పించడం ఈ రైతు మేళా ప్రధాన ఉద్దేశమని, నీటి వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో పంటలు సాగు చేయడం, అధిక దిగుబడులు ఇచ్చే పంటల ఎంపిక, పంటల సాంద్రత పెంపు, శాస్త్రీయ సాగు పద్ధతుల అమలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం వంటి అంశాలపై రైతులకు వివరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పాటు కాలానుగుణంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయంలో నీటి వినియోగాన్ని తగ్గిస్తూ, భూసారాన్ని కాపాడుకుంటూ, పెట్టుబడి వ్యయాన్ని నియంత్రించి అధిక ఉత్పత్తి సాధించే విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. రైతు మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ రంగ ప్రముఖులు పాల్గొని రైతులకు వివిధ అంశాలపై విలువైన సూచనలు, సలహాలు అందించనున్నారు. పంటల సాగులో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, నీటి యాజమాన్య పద్ధతులు, పంటల ఉత్పాదకత పెంపు, నేలసాంద్రత మట్టి నమూనా పరీక్షలు, ఆధునిక సాగు విధానాలు, వ్యవసాయ యాంత్రీకరణ ప్రాధాన్యత వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, పరిశోధనల ఫలితాలు, శాస్త్రీయ సాగు విధానాలను రైతులకు చేరువ చేయడం ద్వారా వ్యవసాయంలో గుణాత్మక మార్పులు తీసుకురావడానికి ఈ మేళా దోహదపడుతుందని, రైతులు తమకు ఎదురవుతున్న వ్యవసాయ సమస్యలను నిపుణుల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కార మార్గాలను తెలుసుకోవాలని, శాస్త్రవేత్తలు అందించే సూచనలను తమ భూముల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 9వ తేదీన జిల్లాకు చెందిన రైతులు హకీంపేటలో జరిగే రైతు మేళాకు హాజరయ్యేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు, రాష్ట్రస్థాయి రైతు మేళాలో నాగర్ కర్నూల్ జిల్లా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 2,500 మంది రైతులను ఎంపిక చేసినట్లు, రైతులకు రైతు మేళా ప్రాధాన్యతను వివరించడంతో పాటు, అక్కడ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో వారు



చురుకుగా పాల్గొనేలా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటున్నారని, జిల్లా నుంచి వెళ్లే ప్రతి రైతుకు రైతు మేళాలో అందుబాటులో ఉండే వ్యవసాయ విజ్ఞానాన్ని తెలుసుకునే అవకాశం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా నుంచి ఎంపిక చేసిన 2,500 మంది రైతులను హకీంపేటకు సురక్షితంగా హాజరయ్యేందుకు ప్రత్యేకంగా 50 బస్సులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఒక్కో బస్సులో 50 మంది రైతులు ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించినట్లు, రైతుల ప్రయాణాన్ని క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు, మార్గమధ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి బస్సుకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. సంబంధిత అధికారి రైతుల హాజరు, ప్రయాణ ఏర్పాట్లు, రైతు మేళా సందర్శన, తిరుగు ప్రయాణం తదితర అంశాలను పర్యవేక్షించనున్నారు. అదేవిధంగా ప్రతి బస్సుకు ఒక పోలీసు అధికారిని భద్రతా బాధ్యతల కోసం నియమించడంతో పాటు, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఒక్కో బస్సుకు ఒక మహిళా సంఘం సభ్యురాలిని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. దీంతో ప్రతి బస్సులో వ్యవసాయ శాఖ అధికారి, పోలీసు అధికారి, మహిళా సంఘం సభ్యురాలు అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందించనున్నారు. రైతుల ప్రయాణం ప్రారంభమైనప్పటి నుంచి తిరిగి స్వగ్రామాలకు చేరుకునే వరకు అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు దూరప్రాంతాల నుంచి రైతు మేళాకు ప్రయాణించనున్న నేపథ్యంలో వారి సౌకర్యాలకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది, రైతులకు ప్రయాణ సమయంలో అల్పాహారం, రైతు మేళా సందర్శన సందర్భంగా మధ్యాహ్న భోజనం, తిరుగు ప్రయాణంలో రాత్రి భోజనం అందించేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. రైతులకు రవాణా, భోజనం, భద్రత వంటి అన్ని సౌకర్యాలు కల్పించి వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు మేళాలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించే సలహాలను పాటించడం ద్వారా పంటల నాణ్యత, దిగుబడి పెంచుకోవడంతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. రైతు మేళాలో పొందిన అవగాహనను తమ గ్రామాలకు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లి ఇతర రైతులకు కూడా వివరించాలని కలెక్టర్ కోరారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు అందించే సూచనలు, సలహాలను ఆచరణలో పెట్టడం ద్వారా జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి రైతులు భాగస్వాములు కావాలని, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతుల అమలు, నీటి వనరుల సమర్థ వినియోగం, పంటల ఉత్పాదకత పెంపు, సాగు ఖర్చుల నియంత్రణ ద్వారా రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు.

విష్ణు ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రీన్ దీపావళి వేడుకలు





నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07: బీవీఆర్ఐటీ ప్రాంగణంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో శనివారం గ్రీన్ దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి దీపావళి పండుగ విశిష్టతను, ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు దీపావళి ప్రత్యేకతపై మాట్లాడారు. పర్యావరణానికి హాని కలిగించని బాణాసంచాను మాత్రమే వినియోగిస్తామని విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు సహజ రంగులతో అందమైన రంగోళిలను రూపొందించారు. మరికొందరు విద్యార్థులు పిండి, మట్టితో ప్రమిదలను తయారు చేస్తూ తమ సృజనాత్మకతను చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా వివిధ ఆకృతుల్లో ప్రమిదలను రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బాణాసంచా కాల్చి దీపావళి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. బీవీఆర్ఐటీ కళాశాల డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, జనరల్ మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది.

సెల్‌ఫోన్ లాక్కొని వేధింపులు.. విద్యార్థి ఆత్మహత్య

వెంగళరావునగర్, నవంబర్ 7 : తాను చదువుతున్న కళాశాల లెక్చరర్, ప్రిన్సిపాల్ సెల్ ఫోన్ లాక్కుని వేధించడంతో మానసిక వేదనకు గురైన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన కట్టా భాను ప్రసాద్ రెడ్డి(20) బల్కంపేటలోని చెన్నైస్ అమ్రిత హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో హోటల్ మేనేజ్‌మెంట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చదువుకుంటూనే ఖాళీ సమయాల్లో జెప్టోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మరికొందరు మిత్రులతో కలిసి ఎస్ఆర్‌నగర్ లోని ఓ గదిలో అద్దెకుంటున్నాడు. వారం రోజుల కిందట కళాశాల లెక్చరర్ భాస్కర్ ఫొటోను ఏఐతో మార్ఫింగ్ చేసి స్నేహితుడు శేఖర్‌కు పంపించాడు. ఆ చిత్రాన్ని శేఖర్ కూడా సరదాగానే లెక్చరర్‌కు చూపాడు. తన చిత్రాన్ని మార్ఫింగ్ చేసినందుకు కోపోద్రిక్తుడైన లెక్చరర్ భాస్కర్.. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌కు ఫిర్యాదు చేశాడు. ప్రిన్సిపాల్ భాను ప్రసాద్ రెడ్డిని పిలిచి తీవ్రంగా మందలించడంతో పాటు సెల్‌ఫోన్ లాక్కున్నాడు. తల్లిదండ్రులను కళాశాలకు పిలిపిస్తేనే ఫోన్ అప్పగిస్తానని చెప్పాడు. అయితే జెప్టోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నందున సెల్ ఫోన్ లేకపోతే ఇబ్బంది పడతానని.. వేడుకున్నా.. వినలేదు. విషయాన్ని విద్యార్థి తన సోదరుడు ప్రవీణ్ రెడ్డికి చెప్పాడు. గురువారం కళాశాలకు వచ్చిన ప్రవీణ్‌రెడ్డి లెక్చరర్‌తో పాటు ప్రిన్సిపాల్‌తో మాట్లాడాడు. తన సోదరుడు పొరపాటు చేశాడని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని హామీ ఇచ్చాడు. అయినా ప్రిన్సిపాల్ సెల్ ఫోన్‌ను తిరిగి ఇవ్వలేదు. మరుసటి రోజు శుక్రవారం రోజు రాత్రి తానుంటున్న గదికి వెళ్లిన భాను ప్రసాద్ రెడ్డి..లోపలి నుంచి గడియ పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి మరో స్నేహితుడైన నూతన్ రాత్రి వెళ్లి కిటికీలో నుంచి చూసి భాను ప్రసాద్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించాడు. మృతుడి సోదరుడు ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, లెక్చరర్, ప్రిన్సిపాల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉంటే శనివారం ఉదయం పలువురు విద్యార్థులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కళాశాల ముందు బైఠాయించారు. కళాశాల యాజమాన్యం వేధింపులతోనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడంటూ ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్, లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కళాశాల లెక్చరర్ భాస్కర్, ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.



షేక్‌పేటలో బాధితుడి నుంచి రూ.50 వేలు లాక్కున్న వైనం

నగరంలోని చిత్ర పరిశ్రమకు సంబంధించిన వ్యక్తులు ఎక్కువగా ఉండే పోలీసు స్టేషన్ అది. ప్రతీసారి ఏదో ఒక వ్యవహారంతో ఆ పోలీసు స్టేషన్ వార్తల్లోకి ఎక్కుతుంది. తాజా సంఘటనలోనూ ఖాకీలే దారిదోపిడీదారులుగా మారిన వైనం కమిషనరేట్ పోలీసులకు తలవంపులు తెచ్చిపెడుతున్నదని సీనియర్ అధికారులు అంటున్నారు. అసలు జరిగిందేంటంటే ఈనెల 4న ఒక వ్యక్తి తనకు అత్యవసరంగా ఉందంటూ తన స్నేహితుడిని డబ్బులు అడిగితే అతను షేక్‌పేట నాలా వద్దకు తెచ్చి ఇచ్చి వెళ్లిపోయాడు. ఆ సమయంలో అతను డబ్బులు లెక్కపెడుతుండగా పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు ఆ డబ్బులను గమనించారు. అతను బ్యాగులో పెట్టుకుంటుండగా అతనిని ఆపి నీ దగ్గర ఏమున్నాయి అని అడిగి.. అతను భయపడి స్వీటుబాక్సు అని చెప్పడంతో మరింత రెచ్చిపోయి జీపు ఎక్కు అంటూ గట్టిగా బెదిరించారు. ఆ బ్యాగులో ఏమున్నాయంటూ చూడడంతో డబ్బులు కనిపించాయి. దాంతో తమకు 70వేలు ఇవాలని అడిగి అతను తనకు అవసరమున్నాయని చెప్పడంతో గట్టిగా మీదపడి రూ.50వేలు లాక్కుని వెళ్లిపోయారు. రెండురోజుల తర్వాత ఆ బాధితుడు సంబంధిత పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కానిస్టేబుల్, హోంగార్డుపై కేసు నమోదు చేశారు. కానీ అసలు సూత్రధారి ఆ స్టేషన్ సెక్టార్ 2 ఎస్ఐ మాత్రం ఈ వ్యవహారం నుంచి తెలివిగా తప్పించుకున్నాడు. కానిస్టేబుల్‌తో కలిసి ఈ మొత్తం తతంగాన్ని నడిపిన ఎస్ఐని మాత్రం కేసు నుంచి తప్పించడంపై పోలీసు వర్గాల్లో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. అంతేకాకుండా దోపిడీకి పాల్పడ్డ కానిస్టేబుల్ శుక్రవారం రాత్రి నుంచే పరారీలో ఉన్నాడు. బాధితుడు పీఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడన్న సమాచారం అందించిన సదరు ఎస్ఐ సూచనల మేరకే కానిస్టేబుల్ తప్పించుకుపారిపోయాడని తెలుస్తోంది. నాన్‌బెయిలబుల్ కేసులయ్యాయని, దీంతో ఖచ్చితంగా రిమాండ్‌కు పోవలసి వస్తుందంటూ ఆ ఎస్ఐ చెప్పడంతో కానిస్టేబుల్ పారిపోయాడంటూ పీఎస్‌లో చెప్పుకుంటున్నారు. ఈ వ్యవహారంలో కీలకంగా ఉండి డబ్బులు తీసుకున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ మాత్రం ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నాడు. అంతేకాకుండా పెట్రోలింగ్ డ్యూటీస్ రాసే రిజిస్టర్‌లో కూడా ఆ రోజు తాను డ్యూటీలో లేనట్లుగా చూపిస్తూ అందులో తన పేరు లేకుండా చేసుకున్నాడని తెలిసింది. ఈ దారిదోపిడీకి సూత్రధారి అయిన ఎస్ఐ పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోవడంతో పెద్ద చర్చే జరుగుతోంది. తాము డబ్బులు చూశామని, వాటిని ఏం చేయాలంటూ అడిగిన కానిస్టేబుల్‌తో అతనిని బెదిరించి లాక్కురండని చెప్పినట్లుగా హోంగార్డు తన విచారణలో చెప్పినట్లు తెలిసింది. అయితే గతంలో రోలెక్స్ వాచ్ దొంగతనం చేసిన కేసులో కీలక అధికారిని కేసు నుంచి తప్పించి ఓ సాధారణ కానిస్టేబుల్‌ను బాధ్యుడిని చేస్తూ కేసును పక్కదోవ పట్టించిన ఉన్నతాధికారి ఈ వ్యవహారంలో కూడా సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను తప్పించేందుకు పావులు కదుపుతున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే కానిస్టేబుల్‌ను పట్టుకుంటే మొత్తం వ్యవస్థ బయటకు వస్తుందని, అతనిని కేసు అయిన వెంటనే పారిపోవాలంటూ ఎస్ఐ ద్వారా ఆ ఉన్నతాధికారే సలహా ఇప్పించారట. ఆ అధికారికి ఎస్ఐనుంచి ప్రతీ నెలా రూ.20లక్షలకు పైగా ముడుపులు ముడుతున్నాయని, ఈ విషయంలో ఎస్ఐని విచారణకు పిలిస్తే తన పేరు బయటకు వచ్చే అవకాశముందంటూ భావించి డ్యూటీ బుక్‌లో ఎస్ఐ పేరు లేకుండా చేసుకోమని ఆ ఉన్నతాధికారే సలహా ఇచ్చినట్లు నిఘావర్గాల్లో చర్చ జరుగుతోంది.